విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ఇంజనీరింగ్ విద్యార్థులకు విశ్వేశ్వరయ్య మర్గదర్శకుడు

- డి.బి.ఎస్ కళాశాల కరస్పాండెంట్ సుధీర్ నాయుడు

విశాలాంధ్ర - కావలి: ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య మర్గదర్శకుడని స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పేర్కొనారు. శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వ రయ్య జయంతి పురస్క రించుకుని కళాశాల ఆవరణంలో జరిగిన ఇంజనీర్స్ డే కార్యక్రమంలో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పులమల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ప్రతి విద్యార్థి ఆయనను స్మరించు కోవడం బాధ్యతని ఉద్బోధించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ నేటి యువ ఇంజినీర్లకు విశ్వేశ్వరయ్య స్ఫూర్తి ప్రదాత అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి .రమేష్ బాబు, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ శాస్త్ర కోవిదుడు పిపిరావు పలువురుకి ఆదర్శ ప్రాయుడు

- లోక్ అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి



విశాలాంధ్ర - కావలి: సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది, న్యాయ శాస్త్ర కోవిదుడు, రాజ్యాంగా నిపుణులు దివంగత వవని పరమేశ్వర రావు న్యాయవాది వృతికి వన్నె తెచిన్నారని లోక్ అదాలత్ సభ్యులు యం.మాలకొండా రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ముసునూరు ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆవరణంలో పద్మ భూషణ్ పి.పి రావు 6వ వర్థంతి సందర్భంగా న్యాయశాస్త్రం పై అవగాహన సదస్సుని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాలకొండా రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా మొగిలిచెర్ల గ్రామంలో జన్మించి, నేలురు విఆర్సి కళాశాలలో ఉన్నత విద్య ను అభ్యసించి, సుప్రీం కోర్టు లో సీనియర్ న్యాయవాది గా ఆయన పనిచేశారన్నారు. వారు చారిత్రాత్మికమైన కేసులను వాదించి న్యాయవాద వృతికి గౌరవాన్ని తెచ్చి, తెలుగు వారి ప్రతి ష్టను జాతీయ స్థాయిలో నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.సుజాత, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పి.పి రావు చిత్ర వటానికి పూలమాల తో నివాళి అర్పించారు.

వినాయక విగ్రహ ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి

- కావలి రెండవ పట్టణ సిఐ సుధాకర్

విశాలాంధ్ర - కావలి: వినాయక విగ్రహ ఏర్పాటుకు పోలీసు మందస్తు అనుమతి తప్పనిసరిగా పొందివుండాలని, మైక్ ఉంటే విధిగా చలానా చెల్లించి అనుమతి పొందాలని కావలి రెండవ పట్టణ సిఐ సుధాకర్ శుక్రవారం తెలిపారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు సమయంలో నిర్వాహకులు చేయు విద్యుత్ అలంకరణ/ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి సంబంధిత శాఖ అనుమ తులు పొంది వుండాలన్నారు. విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలలో గాని, ఊరేగింపులలో గాని, నిమజ్జ నకు తీసుకొని పోవు సమయంలో పోలీసు/ఫైర్ శాఖల అనుమతులు లేకుండా బాణాసంచా కాల్చ రాదన్నారు. అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారాన్ని అయినా పోలీసులకు డయల్ 100 ద్వారా తెలియజేసి సహకరించాలన్నారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసుకున్న మండపము వద్ద ఖచ్చితముగా కమిటి సభ్యులు ఒకరైన ఉండాలని తెలిపారు. నేరాలను అరికట్టుటకు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు సూచనలను అందరూ పాటించాలన్నారు.

టిఆర్ఆర్ కాలేజీ నందు విద్యార్థులకు హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : టి ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు. మహిళా సాధికారతా విభాగం తరపున విద్యార్థులకు హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాంను కళాశాల సెమినార్ హాల్ నందు ఏర్పాటు చేయడ మైనది. ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ గారు అధ్యక్షత వహించి, విద్యార్థులను ఉద్దేశించి ఆరోగ్యమే మహాభాగ్యం అనీ, కరోనా అందరికీ పరిశుభ్రతను నేర్పిందని, ఇంకా మెరుగైన ఆరోగ్య విషయాలను తెలుసుకొని పాటించాలని, హితవు పలికారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కె శర్మిష్టారెడ్డి సంకల్ప హాస్పిటల్ కందుకూరు. వారు విద్యార్థుల ఉద్దేశించి, మహిళా ప్రాథమిక ఆరోగ్య అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం తరపున నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, మహిళా సాధికారత కన్వీనర్ శ్రీమతి షేక్ షానాజ్ బేగం , శ్రీమతి జె .మైత్రి, డాక్టర్ కె.పద్మావతి ,మరియు డాక్టర్ ఏం అనూష తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్ పిసిబి స్టార్ట్ అప్ విద్యార్థులకు ఫైనాన్స్ భరోసా : రామయ్య

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : దృష్టి కేంద్రీకరణ, సహనం లాంటి నైపుణ్యాలు, విద్యార్థుల విజయ సాధనకు మార్గదర్శకమ వుతాయని విశిష్ట ఎండి సాయి సందీప్ ఉద్బోధించారు. ఫైనల్, ప్రి ఫైనల్ ఇయర్ డిప్లొమా విద్యార్థులకు శుక్రవారం జరిగిన పిసిబి వర్క్ షాపు ముంగింపు సభలో ఆయన మాట్లాడారు. తాను ఊహించిన దానికంటే ప్రకాశం విద్యార్థులు సబ్జెక్టు నేర్చుకోవాలన్న ఆసక్తి కనబరిచారాన్నరు. అతిథిగా హాజరైన కరస్పాం డెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాప్‌ల పట్ల ఆసక్తి ఉంటే నిర్వహించడానికి ప్రకాశం యాజమాన్యం సిద్ధంగా ఉన్నార న్నారు. ఉద్యోగాలకు పరిమితం కాకుండా స్టార్ట్-అప్ కంపెనీల స్థాపనకు వచ్చేవారికి ఆర్థిక వనరుల కల్పనకు కాలేజీ యాజమాన్యం సహాయప డుతుందని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. పిసిబి, సెన్సార్ల తయారీకి అవసరమైన నైపుణ్యాలను గడించాలని కోరారు. వర్క్ షాప్ లో ప్రతిభ కనబరిచిన డిప్లమో విద్యార్థులకు ఐయస్ఓ గుర్తింపు మెరిట్ సర్టిఫికెట్స్ ను, క్విజ్ లో గెలిచిన విద్యార్థులకు మెడల్స్ ను సాందీప్, రామయ్య అందచేసారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సంస్థ ట్రైనర్స్ శాస్త్రి, అనంత, విష్ణు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రవికుమార్, ఈసీఈ ప్రొఫెసర్ వికే రావు, మస్తాన్ వలి, రసూల్ మరియు షరీఫ్ లు పాల్గొన్నారు.

సంయుక్త సంరక్షణలోని పిల్లలకు నోట్ బుక్స్ వితరణ

విశాలాంధ్ర - కావలి : సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు పట్టణానికి చెందిన శ్రీనివాస బుక్ స్టాల్ నిర్వాహకులు దివంగత కె. శ్రీనివాసరావు - సునీత దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు శుక్రవారం నోట్ బుక్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో చదువు తున్న చిన్నారులకు బుక్స్ వితరణ చేసిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, కె. శ్రీనివా సరావు సునీత దంపతుల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

17న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: గండిపాలెం లోని ఏపీ గురుకుల విద్యాలయం, పూర్వ విద్యార్థుల మహా సమ్మేళన కార్యక్రమాన్ని, ఈనెల 17వ తేదీన నిర్వహి స్తున్నట్లు, రూటీ కమిటీ సభ్యులు పి.రమేష్, పి.కిరణ్ లు తెలి పారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లా డారు. ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గండిపాలెంలో సుమారు 45 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల నిర్మించారని తెలిపారు. ఆపాఠశాలలో విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి విద్యావంతులగా తయారయ్యారని తెలిపారు. ఆపాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు తప్పనిసరిగా విచ్చేసి ఈ మహా సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యా యులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రూటీ కమిటీ సభ్యులు పి. రామాంజనేయులు, సిహెచ్.అనిరుద్ పాల్గొన్నారు.

లబ్ధిదారులు గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలి: హౌసింగ్ ఏఈ

విశాలాంధ్ర - వరికుంటపాడు: మండలంలోని తోటల చెరువుపల్లి పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలు శాంక్షన్ అయిన లబ్ధిదారులు త్వరితగతిన గృహ నిర్మాణాలు చేపట్టాలని హౌసింగ్ ఏఈ ఎర్రయం అన్నారు. శుక్రవారం సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌలాలి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఎర్ర ఓబ య్య,హౌసింగ్ వర్క్‌ఇన్స్పెక్టర్‌స య్యద్‌నాయబ్‌రసూల్,పలువురు లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నక్కల కాలువ మరమ్మత్తులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ముత్తుకూరు: నక్కల కాలువకు వరదలు వస్తే రైతాంగం దుస్థితి ఎలా ఉంటుందన్న పరిస్థితిని 2017 లో వచ్చిన వరదల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చి చూసి వెళ్లారు తప్ప నిధులు మంజూరు చేసి రైతుల కష్టాలను తీర్చిన దాఖలు లేవని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నక్కల కాలువ మరమ్మత్తుల పనులకు శుక్రవారం ఆయన పొట్టి వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2017లో వచ్చిన వరదల కారణంగా నక్కల కాలువ బ్రిడ్జి పులి వరద నీరు పారడాన్ని అప్పటి ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి చూసి కాలువ మరమ్మత్తులకు, బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని రైతులకు హామీ ఇచ్చి వెళ్లారు తప్ప ఐదేళ్లపాటు పదవులు ఉండికి ఏనాడు ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. రైతులు ఈ కాలువ వల్ల వ్యవసాయ రైతులు, ఆక్వా రైతులు దెబ్బతింటున్నారని ముత్తుకూరు, వెంకటాచలం రైతులు తన వద్దకు వచ్చి తమ దుస్థితిని చెప్పడం జరిగింది అన్నారు. వెంటనే ఈ పనులను చేపట్టాలంటే నిధులు మంజూరు చేయించి పనులు చేయాలంటే వర్షాలు వచ్చే అవకాశం ఉందని టెండర్ ఖరారు కాకముందే మిత్రుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి నీ ఎవరైనా కాంట్రాక్టర్ చేత పనులు ప్రారంభిస్తే టెండర్ ఎవరికి వచ్చిన చేసిన పనులకు ఆ కాంట్రాక్టర్ వద్ద చేసిన పనులకు అయిన ఖర్చులను తాను ఇప్పించడం జరుగుతుందని చెప్పడం జరిగిందన్నారు. దీంతో పనులను యంత్రాల సహాయంతో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముత్తుకూరు, వెంకటాచలం మండల కన్వీనర్లువిష్ణువర్ధన్ రెడ్డి, వెంకట శేషయ్య, ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందే లు వెంకటరమ

ణయ్య, నాయకులు జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, కోదండరామిరెడ్డి, దయాకర్రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, స్వీపా రెడ్డి రామ్మోహన్ రెడ్డి, చెన్నారెడ్డి, సర్పంచులు మునుకూరు జనార్దన్ రెడ్డి, ప్రతాప్, అన్నా బత్తిన కృష్ణవేణి, ఇంజనీరింగ్ అధికారులు , వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డియం

విశాలాంధ్ర - కావలి : "డయల్ యువర్ డియం" కార్యక్రమం బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. కావున ప్రజలు, ప్రయాణికులు 9959225643 నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమం లో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కోరారు. కావలి డిపో పరిధిలోని ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని తమ సమస్యలను తెలపాలని, ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలు,రాయితీలగురించితెలుసుకుని కావలిడిపో అభివృద్ధికి దోహదపడాలని డిపో మేనేజర్ కోరారు.

మరోసారి మండలకన్వీనర్‌గా మద్దిబోయిన

విశాలాంధ్ర - బిట్రగుంట : బోగోలు మండలవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రెండవసారి మద్దిబోయినవీరరఘునుఎంపిక చేస్తూశుక్రవారంఆపార్టీకేంద్ర కార్యాలయంఉత్తర్వులుజారీ చేసింది జిల్లాలోని46మండలాల అధ్యక్షులనుపార్టీఅధిష్టానం ప్రకటించగారఘురెండవసారి అధ్యక్షపగ్గాలు చేపట్టాడు 1999 నుండికాంగ్రెస్ పార్టీలోపనిచేస్తున్న ఈయన2004లోమండలయూత్ కాంగ్రెస అధ్యక్షునిగా2006లో బోగోలుమేజర్ పంచాయతీ ఉపాధ్యక్షునిగా 2013లో నాగులవరంసింగల్ విండో డైరెక్టర్‌గా 2019నుండి2022వరకు నాగులవరం సహకారవ్యవసాయ పరపతిసంఘం అధ్యక్షునిగా పనిచేశాడు మండలకన్వీనర్ గా బాధ్యతలు చేపట్టినతరువాత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూరు శాతంఫలితాలు సాధించడంతో పాటుశాసనసభ ఎన్నికల్లోపార్టీగెలుపునకు విశేషకృషిచేశాడు ఎత్తులకు పైఎత్తులువేయగలదిట్ట, రాజకీయచతురతకలిగినరఘునిమండలకన్వీనర్‌గా ఎంపికచేయడంపట్లఆ పార్టీవర్గాలు హర్షంవ్యక్తంచేశాయి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

---- పెన్షన్ల పంపిణీలో వైసీపీ నేతలు ----

విశాలాంధ్ర - జలదంకి: పార్టీలతో సంబంధం లేకుండా, కులమతాలకు అతీతంగా, రాష్ట్రంలో ఉన్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజే యాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని సచివాల య కన్వీనర్ ఒంటేరు చిన్న లక్ష్మీనరసారెడ్డి అన్నారు. గురువారం సర్పంచ్ వలుకురి సీతారా వమ్మ, నాయకులు పసుపులేటి ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెన్షన్లు రావాలంటే పార్టీ నాయకుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు వాలంటీర్లే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలుద్దాం, ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ చేవూరి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జల్లంకి మండలంలో వైసిపి బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు పెద్ద లక్ష్మీనరసారెడ్డి, వలుకూరి రవిచంద్ర, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రాపూరు పోలీస్ సబ్ న్స్పెక్టర్‌గా మాల్యాద్రి

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా కావలి నుండి సాధారణ బదిలీపై రాపూరు సబ్ ఇన్స్పెక్టర్‌గా శుక్రవారం బాధ్యతలు చెపట్టిన మాల్యాద్రి. ఇక్కడ పని చెస్తుండిన రంగనాథ్ గౌడ్ కోవూరుకు బదిలీ అయినారు.

పదవుల మార్పిడిపై మండల, పట్టణనాయకులు కార్యకర్తలతో చర్చించనవసరం లేదా?

విశాలాంధ్ర - రాపూరు : తెలుగు దేశం పార్టీ పదవుల్లో వున్న నాయకుల మార్పిడి, తొలగింపులో పై మండల నాయకులతో పట్టణ నాయకులతో, కార్యకర్తల అభిప్రాయం సేకరణలు చెయరా అని రాపూరు మండల, పట్టణ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు తెలియజేస్తూ, రాపూరు పంచాయతీలోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రాపూరు పట్టణ కమిటీలోని సభ్యులు బూత్ కన్వీనర్లు రాపూర్ పట్టణ యువత కమిటీ మైనార్టీ కమిటీ అనుబంధ కమిటీల సభ్యులు సమావేశమైనారు ఈ సమావే శంలో ముఖ్య ఉద్దేశంగా గతవారం రాపూరు పంచాయతీ అధ్యక్షున్ని మారుస్తున్నామంటూ వార్త కథనాలు చూస్తున్నామని కానీ ఒక పంచా యతీ అధ్యక్షున్ని మార్పులు చేర్పులు చేసేటప్పుడు అప్పుడు దాకా పనిచేసిన అధ్యక్షున్ని ఆ కమిటీలోని సభ్యులను ఆ గ్రామ నాయకుల్ని సమావేశ పరిచి మండల నాయకులు మరియు నియోజకవర్గ ఇన్చార్జికురు గొండ్ల రామకృష్ణఆ గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల్ని వారి యొక్క అభి ప్రాయాలను తెలుసుకొని మీ యొక్క గ్రామ నాయకులకు ఏ నాయకుడైతే మీరు బలంగా పనిచే స్తారు మీ యొక్క గ్రామపంచాయతీకి ఏ నాయకుడు అందుబాటులో ఉంటాడు అని తెలుసుకొని గతంలో నియమించేవాళ్లు కానీ గ్రామపంచాయతీలో ఎవరిని సంప్రదించకుండా ఈ యొక్క గ్రామపం చాయతీ అధ్యక్షుడిని మార్చడం అనేది సబబు కాదని ఈ యొక్క సమావేశంలో నిర్ణయించారు అందు వలన ఈ యొక్క నిర్ణయాన్ని మార్చుకొని కురుకొండ్ల రామకృష్ణ మాజీ శాసన సభ్యులు రాపూరు పట్టణ నాయ కులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నామని రాపూరు మండల నాయకులు కార్యకర్తలు తెలియజేసారు.

మతిస్థిమితంలేని మహిళలను ఆదరించిన భవాని ఆదరణ కేంద్రం

విశాలాంధ్ర - బిట్రగుంట: ప్రకాశంజిల్లాసంతనూతలపాడు మండలంలోమతిస్థిమితంలేకరోడ్డు మీద తిరుగుతున్న ఇద్దరు మహిళలను ఒంగోలు సఖిసిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు విషయం తెలుసు కున్నబోగోలుమండలం ముంగమూరురోడ్డులోనిభవాని ఎడ్యుకేషనల్ సోసైటి ఆదరణకేంద్రండైరక్టర్ డాక్టర్ కట్టిపల్లిసింహాద్రిరావు, భవానిదంపతులు చేరదీసి అక్కున చేర్చుకున్నారు ఈసందర్భంగా ఆద రణకేంద్రంవ్యవస్థాపకురాలు భవానిమాట్లాడుతూ శుక్రవారం తనజన్మదినమని అదేరోజుచిన్న వయస్సు లోనేతల్లితండ్రులులేక ఆదరించే వాళ్లులేక అనాథలుగా తిరుగుతున్న ఇద్దరు మహిళలను ఆదరించే అవకాశం రావడం అదృష్టంగా బావిస్తున్నానన్నారు ఇద్దరికి వైద్య సహాయం అందించి మంచిభవిష్యత్ కల్పించడానికి కృషి చేస్తామన్నారు

స్మృతివనం నిర్మాణంలో ప్రతిఇంటి భాగస్వామ్యం

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్



విశాలాంధ్ర - కావలి: స్వాతంత్ర సంగ్రామంలో అసువులు బాసిన వీరుల స్మృతి వనం నిర్మాణానికి ప్రతి ఇంటిని భాగస్వామ్యం చేయడమే ముఖ్య ఉద్దేశంగా "నా భూమి - నా దేశం" కార్యక్రమం నిర్వహిస్తూ, ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ తెలిపారు. భారతీ య జనతా పార్టీ "నా భూమి - నా దేశం" కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని బుడం గుంటలో శుక్రవారం పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం అధ్యక్షతన ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వారు ఒక కలశం తీసుకొని వెళ్లి ప్రతి ఇంటి నుండి కొంచెం మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ఆదేశానుసారం అమృత మహోత్స వాలలో భాగంగా "నా భూమి - నా దేశం కార్యక్రమం" నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి అసెంబ్లీ మాజీ కన్వీనర్ సివిసి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి లింగాల ప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ మాల్యాద్రి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాసులు, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు కామినేని ఉదయలక్ష్మి, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తూమాటి తిరుపతి స్వామి, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, ఎస్సీ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు కటకం మనోజ్ కుమార్, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరి వెంకట్ రెడ్డి, శెట్టిపల్లి నవీన్, పోతురాజు, వేణు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లోఘనంగా ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలుమండలంకడనూతలలోని రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోశుక్రవారం మోక్షగుండంవిశ్వేశ్వరయ్య జన్మదినమునుపురస్కరించుకొని ఇంజనీర్స్ డేనిఘనంగా నిర్వహించినట్లుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపాడు. ఈసందర్భంగావారు మాట్లా డుతూఇం జనీర్స్ డే సందర్భం గా కావలిలోపబ్లిక్ హెల్త్ సబార్డినేషన్లోడిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గాపని చేస్తున్న కైలా విజయలక్ష్మిని ముఖ్య అతిథిగా కళాశాలకుఆహ్వానించి సన్మానించడంజరిగిందన్నారు సన్మాన నతరంఆమె మాట్లాడుతూమోక్షగుండం విశ్వేశ్వరయ్యజీవితకాలంలో దేశానికిచేసిననిస్వార్థసేవలను కొని యాడారు. విద్యార్థిని విద్యార్థులు విశ్వేశ్వరయ్యని ఆదర్శంగాతీసుకొనిగొప్పవారు కావాలన్నారు. పైకార్య క్రమంలో పరిపాలనఅధికారిఆర్ వి .రమణారెడ్డి అన్నివిభాగాల అధిపతులు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఏ కిరణ్ కుమార్ వై కిరణ్ కుమార్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, బీటెక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

నేను సైతం బాబుకోసం రిలే దీక్షలకు సోమిరెడ్డి సంఘీభావం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరురూరల్లోరిలే దీక్షలో ఉన్ననాయకులు, కార్య కర్తలకు సంఘీభావం తెలిపిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయంలో అఖండ జ్యోతి, కాగడాలను వెలిగించిన సోమిరెడ్డిసీబీఎన్ పై అక్రమంగా బనాయించిన అక్రమ కేసుల విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతం చేయాల్సిన బాధ్యతను యువత చేపట్టాలని పిలుపుచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును సామాన్య ప్రజలతోపాటు వైసీపీ నాయకులుకూడా వ్యతిరేకిస్తున్నారురాష్ట్రభవిష్యత్తుకోసంతెలుగుదేశం, జనసేన పార్టీలు కలిశాయిఇక జగన్రెడ్డి రాజకీయ పతనం ఖాయం అని చంద్రమోహన్ రెడ్డి అన్నారు

పోషక విలువలతోనే సంపూర్ణ ఆరోగ్యం : సూపర్వైజర్ సునీత

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత సూచించారు. శుక్రవారం కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని వలేటివారిపాలెంమండలం సెక్టార్ 2 పోలినేనిపాలెం లోని అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ శర్మిష్ఠ చూచన మేరకు సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో పోషణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గర్భవతులు, బాలింతలు హాజరైనారు వారికి పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహార పదార్థాల గురించి వివరించారు. పిండిపదార్థాలు, ప్రోటీన్లు, విటమిన్లు ఉన్న పదార్థాలలో ఎక్కువగా ఉంటాయన్నారు. ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల తల్లులు, మహిళలు రక్తహీనతకు గురికాకుండా వుంటుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే అను బంధ పోషకాహారం గర్భవతులు, బాలింతలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.కృష్ణకుమారి,ఎ.అరుణ హెల్పర్లు ,వి.మల్లేశ్వరి,ఎస్ కె.అమీన, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

17వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 17వ వార్డు లో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పర్యటించారు. వార్డులోని ప్రజలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్, వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి నారాయణ, గుడ్లూరు మాల్యాద్రి, కనపర్తి రాజశేఖర్, జనిగర్ల మహేంద్ర, పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాలేపాటి ఆధ్వర్యంలో మూడవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు మూడవ రోజు శుక్రవారం కూడా కొనసాగాయి. నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బోగోలు మండల, కావలి పట్టణ పార్టీ శ్రేణులు దీక్షలో సుబ్బానాయుడుతో కలిసి కూర్చున్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చారు. "అక్రమంగా అరెస్టు చేసిన బాబు ని వెంటనే విడుదల చేయాలి", "సీఎం డౌన్ డౌన్", "చేతకాని సీఎం దిగిపోవాలి", "సైకో పోవా లి- సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ కార్యాలయ ప్రాంగణం మారుమ్రోగింది. జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు సమక్షంలో అధిక సంఖ్యలో మాలేపాటికి సంఘీభావం తెలియజేస్తూ వారందరూ దీక్షలో కూర్చున్నారు.

కొండబిట్రగుంట ప్రాథమిక పాఠశాలలో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలుమండలంకొండబిట్రగుంటలోని ప్రభుత్వప్రాథమికపాఠశాలలోశుక్రవారం చదువులతల్లి సరస్వతి విగ్రహాన్ని విగ్రహ నిర్మాణదాత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం చేర్మేన్ శ్రీరామ్‌ల్యాద్రి ఆవిష్కరించాడు అనంతరం మండల విద్యాశాఖ అధికారులు నరసిం హారావు, జయమ్మ దేవస్థానం ఇఓరాధాకృష్ణ ప్రధానోపాధ్యాయుడుమద్దులూరి ప్రసాదరావు విద్యాకమిటీ చైర్మన్ రావిసీనయ్య విజ్ఞానజ్యోతులు వెలి గించారు తదనంతరంవేదగిరి సత్యనారాయణచార్యులు మంత్రపుశ్పాలతో శారదాదేవికి పూజాకార్యక్రమాలు నిర్వ హించారు పైకార్యక్రమంలో ఎంపీడీవో ఏ.వెంకటసుబ్బారావు మం డలపరిషత్ కార్యా లయంపాలనాధికారిఆ ర్.గోవిందరావుపంచాయితీ పరిధి లోనిపాఠశాలల ప్రధానోపాధ్యా యులువిశ్రాంత ఏఈ గోపికృష్ణ వైయస్సార్ జిల్లా నాయకులు కర్తం సురేందర్‌రెడ్డి మండలఉపాధ్యక్షులు కూరపాటి మాధవరెడ్డి సర్పంచ్ శ్రీరామ్ గోపాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీవర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 18 వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కలిగించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఆర్డీవో ఆఫీస్ దగ్గర రిలే నిరాహార దీక్షలు ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ ప్రారంభించారు వారు మాట్లాడుతూ మాదిగ జాతి ఆశా శ్వాస అయినటువంటి ఎస్సీ వర్గీకరణ పట్ల బిజెపి ప్రభుత్వం మాటలకే పరిమితం తప్ప ఆచరణలో ఎస్సీ వర్గీకరణ పట్ల ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని బిజెపి మూల సిద్ధాంతమైన అంత్యోదయ సిద్ధాంతం ఎస్సీ వర్గీకరణ సిద్ధాంతం కూడా చిట్ట చివరి వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనటువంటి లక్ష్యముతో ముందుకు కొనసాగుతుందని గుర్తు చేశారు బిజెపి ప్రభుత్వంలో కార్యకర్త నుండి మన దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల ఇచ్చిన మాట నిలుపుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్ మరియు ఎమ్మార్పీఎస్ కందుకూరు నియోజకవర్గం ఇంచార్చ్ గౌడపేరు కాంతారావు మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ రావినూతల ముత్తు మాదిగ, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎం ఆర్ పి ఎస్ కో కన్వీనర్ చదలవాడ కిట్టు మాదిగ, కోటయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు

రెండవ రోజు కొనసాగిన టిడిపి జనసేన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - జలదంకి: మండల కేంద్రమైన జలదంకి లో చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ కాకర్ల వర్గం తెలుగుదేశం పార్టీ నేతలు, జనసేన పార్టీ నేతలు రెండవ రోజు నిరాహార దీక్ష కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలదంకి మండలం ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు తల్లపనేని మధుసూదనరావు మాట్లాడుతూ రాజకీయాలలో 40 సంవత్సరాల అను భవం, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత అయిన చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు చేసిన సేవలు ఎనలేనివన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశం తోనే చంద్రబాబు నాయుడు అరెస్ట్ అన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా పాల్గొన్న ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి కలిసి ఎన్నికల బరిలో నిలుస్తామని అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రజలంతా హర్షిస్తున్నారన్నారు. చంద్రబాబు

నాయుడు అరెస్టు దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లా రాధాకృష్ణ, కాసు చెంచునాయుడు, గంట అశోక్, మద్దూరు శ్రీనివాసులురెడ్డి, దివి బాబయ్య, అంబటి హరిప్రసాద్ నాయుడు, ముచ్చాల మధుసూదన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, చేవూరి రాజేష్, వీరనారాయణమ్మ, నవనీతమ్మ, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్న అంశాన్ని రాజకీయ కోణంలో చూడడం మంచిది కాదు

--- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ---

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: నాయకులు ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలేగాని, ప్రతి చిన్న అం శాన్ని రాజకీయం చేస్తూ కూర్చుంటే ప్రజా సంక్షేమానికి పాటుపడడం అనేది ఏ నాయకుడికి కుదరదని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు.టిడిపి ఇంఛార్జి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి పై చేసిన విమర్శలు,ఆరోపణలపై ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు అరెస్టు కోర్ట్ వ్యవహారమని, కోర్టు పరిధిలో ఉన్నటువంటి వ్యవహారం గురించి నిరాధారంగా మాట్లాడటం సబబు కాదన్నారు. ఇది వారి రాజకీయ మనుగడకు ఎలాంటి పరిస్థితుల్లో దోహదపడదని ఆయన చెప్పారు. నిరాహార దీక్ష శిబిరాలను తొలగించాల్సిన అవసరం తమకు లేదని , ప్రతిదీ రాజకీయ కోణంలో మాట్లాడ టం వల్ల ఉపయోగం ఉండదని, ఆయన హితవు పలికారు. తాను 65 గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని నియో జకవర్గంలో కల్పించానని చెప్పారు. నియోజకవర్గంలో 80% మేజర్ వంతెనలు తాను నిర్మించినవేనని ,ఇది నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసునని ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. జె.జె.ఎం. క్రింద ?.21. కోట్లు మంజూరయ్యాయన్నారు. మున్సిపాలిటీలో ?.30. కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు మహీధర్ రెడ్డి వివరించారు. అదేవిధంగా ఎంపీ .వీ పి ఆర్ ఫౌండేషన్ క్రింద మొగిలిచర్లలో ఆర్వోప్లాంట్‌కు మిషన్లుఇచ్చారని,బిల్డింగ్ నిర్మాణం కూడా త్వరలో జరుగుతుందని తెలిపారు.

అంకమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణ పనులకు 50 లక్షలు విరాళం ప్రకటించిన ఎం.పి.వేమి రెడ్డి: అంకమ్మ తల్లి నూతన ఆలయాన్ని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గుడి నిర్మాణ పనులను క్షుణంగా పరిశీలించారు. వచ్చే ఎన్నికల్లో నేను నెల్లూరు ఎం.పి.గా,కందుకూరు ఎమ్మెల్యే గా మహీధర్ రెడ్డి పోటీ చేస్తున్నాము. 2024 ఎన్నికల్లో తాను నెల్లూరు ఎంపీగా, కందుకూరు ఎమ్మెల్యేగా మానుగుంట మహీధర్ రెడ్డి పోటీ చేస్తున్నట్లు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆయన ముందస్తు సమాచారాన్ని మీడియాకు వెల్లడించారు. పాలనా దక్షుడైన మహీధర్ రెడ్డిని, తనను గెలిపించాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

మండల కన్వీనర్‌గా పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏఎస్ పేట మండల కన్వీనర్ గా పందిళ్ళపల్లి సుబ్బారెడ్డిని జిల్లా నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దాంతో సుబ్బారెడ్డి మూడోసారి హ్యాట్రిక్ మండల కన్వీనర్ గా నియమించబడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ఏ ఎస్ పేట మండలంలోని అన్ని పంచాయతీలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం ఆయన కృషి చేస్తున్నారు. కార్యకర్తలను నాయకులను తయారు చేయడంలో కీలక పాత్ర పోషించిన ఏఎస్ పేట మండల సీనియర్ నాయకులు పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి కి మూడవసారి ఏఎస్ పేట మండల అధ్యక్ష పదవి దక్కడం పట్ల ఆయన వర్గీయులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏఎస్ పేట మండలంలోనే కాకుండా ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో పదవులు అలంకరించారు. తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం ఆయన, ఆయన సతీమణి ఏఎస్ పేట మండల జిల్లా పరిషత్ సభ్యురాలు శ్రీమతి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ అహర్నిశలు పార్టీ కోసం పని చేస్తున్నారు. ఆ తరుణంలో వారి సేవలను గుర్తించిన వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తిరిగి ఆయనను మూడవసారి ఏఎస్ పేట మండల వైసీపీ కన్వీనర్ గా నియమించింది .ఏఎస్ పేట మండల ప్రజానీకం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు . మండలంలో పెద్దాయనగా (విజిఆర్) గా పిలవబడే, పందిళ్ళపల్లి సుబ్బారెడ్డికి మండల నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు.

ఎన్నికల్లో ముస్లిం జనాభా దామాషా ప్రకారంసీట్లుకేటాయించాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నెల్లూరు నగరంలోనిస్థానికకోటమిట్ట యుసుఫియామ సీదువద్దహాజీ రషీద్ చేతుల మీదముస్లిండిక్లరేషన్ ఆవిష్కరణ జరిగింది. ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ జియా ఉల్ హక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం జనాభా దామాషా ప్రకారం రాబోయే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలిఎమ్మెల్యే సీట్లు ఎంపీ సీట్లుకేటాయించాలని,ఏ పార్టీఅయితే కేటాయిస్తుందో ఆ పార్టీకి ముస్లింలువారి విజయా నికిసహ కరిస్తారనిడాక్టర్ జాకిర్ హుస్సేన్ రచించిన ముస్లిం డిక్లరేషన్ పుస్తకం ద్వారా ముస్లింలలో చైతన్యం రావాలి అని చెప్పారు. చట్టసభలలో ముస్లింలకు ప్రాతినిధ్యం లేక వారి సమస్యలు పరిష్కారం కావ డం లేదని అన్నారు. చట్ట సభల్లో రాజ్యాంగానికి విరుద్ధంగా ముస్లిం సమాజానికివ్యతిరేక బిల్లులు ఆమోదం పొందడానికి కారణం ముస్లిం ప్రజా ప్రతినిధులు లేనందున. కావున ముస్లిం సమాజం సమిష్టిగా కృషి చేసి ముస్లిం ప్రతినిధులను చట్ట సభల్లో పంపాలి ఈ కార్యక్రమంలో హాఫిజ్ షకీల్, హాజీఫజల్, హాజీ సందానీ, హాజీ రహంతుల్లా, హాజీదస్తిగిర్, జిలానీ, హఫీజఉల్ల, ఫయాజ్, ఇలయాస్, రియాజ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు

అత్యాచారం కేసులో నిందితుడు సవరం మాల్యాద్రి అరెస్టు: డీఎస్పి

విశాలాంధ్ర - వరికుంటపాడు: బాలికపై అత్యాచారం చేసిన సవరం మాల్యాద్రిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు కావలి డిఎస్పి వెంకటరమణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుడిని చాకచక్యంగా అరెస్టు చేసిన ఉదయగిరి సిఐ వి.గిరిబాబును వరికుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ శ్రీనివాస్ లను ఆయన అభినందించారు. ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిత్యం వారి నడవడికలను గమనిస్తూ ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు, ఉదయగిరి సబ్ ఇన్స్పెక్టర్లు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ రిలే నిరాహార దీక్షకు సీపీఐ సంగీభావం

విశాలాంధ్ర - కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలో బొల్లినేని క్యాంపు కార్యాలయం సమీపంలో కావలి- ఉదయగిరి మెయిన్ రోడ్డు నందు బ్యాంకు ఆఫ్ బరోడా దగ్గర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నార చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తు వింజమూరు మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తున్న రీలే నిరాహార దీక్షకు సీపీఐ జిల్లా కమీటీ సభ్యులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు సిపిఐ నియ్యెజక వర్గ కార్యదర్శి జ్యోతి అనందరావు సంగీభావం తెలియ జేసారు.ఈ సందర్భంగా బలిజేపల్లి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అదికారంలో వచ్చిన నాలుగున్నర సంవత్సరాల తరువాత ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు అవినీతి కనిపించడం ఏమిటన్నారు. సిఎం.జగన్మోహన్ రెడ్డి ఓటమి భయంతోనే చంద్ర బాబు నాయుడుని అరెస్టు చేసి జైలుకు పంపటం జరిగింది. రోజు రోజుకు తెలుగు దేశం పార్టీ ప్రజాదరణ పెరుగుతుందని వైసిపి ప్రజాదరణ తగ్గతుందిని అరచేతిని అడ్డుపెట్టుకోని స్లుర్యని అపలేరు పోలీసులను అడ్డుపెట్టుకోని ఉద్యమాన్ని అపలేరుని రాబోయే ఎన్నికలలో వామపక్షాలు తెలుగుదేశం పార్టీతొ కలసి వచ్చే పార్టీలు కలువుకోని ఎన్నికలలో వైసిపిని ఓడించటం తధ్యంన్నారు. అదికార పార్టీ నాయుకులు చంద్ర బాబు నాయుడు జైలుపాలు చేయటం దుర్మార్గమని సీపీఐ జిల్లా సభ్యులు తెలిపారు.

పేదలందరికీ ఆరోగ్య భరోసా ప్రభుత్వ లక్ష్యం: ఎంపీడీఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్రంలోని పేదలందరికీ ఆరోగ్య భరోసా కల్పించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమని ఎంఎ డీఓ రఫిక్ అహ్మద్ అన్నారు. శుక్రవారం అయ్యావారిపల్లి సచివాల యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లతో అవగాహన కార్యక్రమం సర్పంచ్ లు దేగా వెంక టేశ్వర్లు, చెన్నెబోయిన ఓబులు కొండయ్య ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈకార్యక్రమంలో ఈఓ (పీఆర్ అండ్ ఆర్డీ)సుమంత్, డాక్టర్మ ణిదీపిక,యంఈఓ-2 మల్లికార్జున, యంఎల్ఓ, కార్యదర్శి రవికుమార్, సచివాలయంసిబ్బంది, ఆరోగ్య సిబ్బంది,వలంటీర్లుపాల్గొన్నారు.

వైయస్సార్సీపి కందుకూరు పట్టణ అధ్యక్షుడిగా షేక్ రఫీ

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణ అధ్యక్షుడిగా ఎస్.కె రఫీని నియమించడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మరియు సహకరించిన శాసనసభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి కి కార్యకర్తలకు అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదములు

ధాన్యం కొనుగోలుదారులకు అనుమతులివ్వాలి

- రైతు సంఘాల సమైక్య నాయకులు కోటిరెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఇతర ప్రాంతాల నుంచి మన జిల్లాకు పాణ్యం కొనుగోలుకు వచ్చే మిల్లర్లకు, వ్యాపారులకు అనుమతులు అధికారులు ఇవ్వాలని, రైతు సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి చిరసాని కోటిరెడ్డి కోరారు. ఈ మేరకు అధికారులకు శుక్రవారం వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. మన జిల్లాలో ఆగస్టు 15వ తేదీ నుంచి వరి కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. పుట్టి ధాన్యం ధర తగ్గిస్తూ వస్తున్నా రని తెలిపారు. పుట్టి (850) కేజీలు ధర రూ.16 వేలకు అడుగుతున్నారని, అదనంగా నిమ్ము పేరుతో 70 కేజీల ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నారని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే మిల్ల ర్లను, మన జిల్లాలో ఉండే మిల్లర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇటువంటి బెదిరింపులు సుమారు మూడు సంవత్సరాల నుంచి జరుగుతున్నాయని, సంబంధిత అధికా రులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మిల్లర్లకు అనుమతులు ఇచ్చి, భద్రత కల్పించాలని తెలిపారు. ఈ ఖరీఫ్ (ఎడగారు) లో జిల్లాలో 1,50 వేల ఎకరాలకు గాను, సుమారు ఐదు లక్షల మెట్రిక్ టన్నులు దిగు బడి రావచ్చని తెలిపారు. ఇప్పటికే 50 శాతం వరి ధాన్యం రైతుల చేతికి వచ్చిందని, అక్టోబర్ 15వ తేదీ లోపల మిగిలిన దాన్యం చేతికందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దాన్ని అమ్మకాలను జిల్లాలో అధికా రులు పర్య వేక్షించి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

చంద్రన్నకు తోడుగా మేము సైతం

రిలే దీక్షలకు రోజురోజుకు పెరుగుతున్న మద్దతు

సంఘీభావం తెలుపుతున్న యువకులు, మహిళలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు రోజురోజుకు మద్ద తు పెరుగుతోంది. ప్రధానంగా యువకులు, మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా తరలివచ్చి దీక్షలకు మద్దతు తెలుపుతు న్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాల సారధి చంద్రబాబు నాయుడు గారికి తోడుగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నారు. రాజకీయ కక్షతో అరెస్టు చేసి జైలులో పెట్టించారంటూ జగన్మోహన్ రెడ్డికి శాపనా ర్థాలు పెడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంతకంతకు బదులు తీర్చాల్సిందేనని నినాదాలు చేస్తు న్నారు. రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి మూడవ రోజుకు చేరగా, ఉలవపాడు మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో నాయ కులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇం టూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాంతో పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు దీక్షలో కూర్చున్నారు. సీఎం డౌన్ డౌన్, చంద్రబాబు నా యుడు అరెస్టు దుర్మార్గం, సైకో పోవాలి, రౌడీ రాజ్యం నశించాలి అంటూ నినా దాలతో హోరెత్తించారు. దీక్ష ముగింపు సంద ర్భంగా ఇం టూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇన్ని వందల మంది స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి రిలే దీక్షలకు మద్దతు తెలుపుతున్నారంటే, ప్రజల గుండెల్లో చంద్రబాబు నాయుడు పట్ల ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందన్నారు. అందుకే ప్రతి ఊరు నుంచి దీక్షల కు తరలివ స్తున్నారని, వీరం దరూ అభిమా నమే ఆయనకు శ్రీరా మరక్ష అని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉలవ పాడు మండల ప్రధాన కార్య దర్శి సుదర్శి శ్రీను, నాయకులు పోలుబో యిన శ్రీనివాసులు, బెల్లం కృష్ణమో హన్, రాచగర్ల శివ కుమార్, చింతల సింగయ్య, అంచు పోగు వాసు, బాలమురళి, జెట్టి సుబ్బ రామిరెడ్డి, చిరుతోటి గిరిబాబు, మహమ్మద్ కరీం, ఖాదర్ బాషా, పవన్ కుమార్, రావి నూ తల రమేష్, ఓగుబో యిన యానాది, సన్నెబోయిన ప్రభావతి, వల్లూరి వెంకటర మణ య్య, అమరనేని రాములు, చిట్టా బంగారు రెడ్డి, గంటా కృష్ణ, జాలమ్మ, తొట్టెం పూడి మాల్యాద్రి తోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజర య్యారు. అలాగే కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు చిలక పాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదెళ్ల వెంకటర మణయ్య, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెం ట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, బత్తిన ఆదెమ్మ, నియో జవర్గ కమిటీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, పొడపాటి మహేష్, రెబ్బవరపు మాల్యాద్రి, రాయ పాటి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయ కులు కంద్రా మా ల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, అల్లం వెంకటే శ్వర్లు, వడ్డేళ్ళ రవిచం ద్ర, తల్లపనేని రవీంద్ర, షేక్ సలాం, షేక్ మున్నా, చుండూరి శ్రీను, పులి నాగరాజు, మహిళా నేతలు కల్లూరి శైలజ, కంసానిమయూరి,ఎస్తేరమ్మ, ద్రాక్షాయిని, బొద్దులూరికొండలరావు,రావుల రవి, గొంది నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అమృత్ ఘాట్ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కండి

బిజెపి మండల అధ్యక్షుడు కంది.మల్లికార్జున్ రెడ్డి...

విశాలాంధ్ర - మర్రిపాడు: ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి. పురంధేశ్వరి ఆదేశానుసారం సెప్టెంబరు 1వ తేదీ నుండి15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా బి.జె.పి తలపెట్టిన అమృత్ వాటిక నిర్మాణానికి మట్టిని సేకరించే కార్యక్రమం నామట్టి-నాదేశం ను మర్రిపాడు బి.జె.పి మండల అధ్యక్షుడు కంది. మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నందవరం, రామనాయుడుపల్లి, డిసిపల్లి పంచాయతీలలో ఇంటింటికీ వెళ్ళి మట్టిని సేక రించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరులకు గౌరవ సూచకంగా దేశం లోని వేర్వేరు ప్రాంతాల నుంచి కలశాల్లో మట్టి సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్తూపం పక్కనే అమృత్ వాటిక పేరుతో ప్రత్యేక స్థూపాన్ని నిర్మించనున్నారు.ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్‌కు ప్రతీకగా ఈ అమృత్ వాటిక నిలువనుంది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు నివాళులు అర్పిం చేం దుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.ఈ మహత్కార్యంలో ప్రతీ ఒక్కరు భాగస్వాముల వ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షుడు అల్లంపాటి సాంబశివారెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి తిరుపతి నాయుడు, వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, బిజెపి నాయకులు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కుపై అవగాహన తెచుకోవాలి : మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర - కొండాపురం: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు సమాచార హక్కు చట్టము పై అవగాహన పెంచుకోవాలని లోక్‌అదాలత్ సభ్యులు యం .మాలకొండ రెడ్డి తెలిపారు. కొండాపురం మండల కేంద్రములో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు చట్ట ముపై ఆవాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడు తూ పరిపాలనలో పారదర్శిక ఏర్పడి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి అని తెలిపినారు ఈ చట్టం వలన అవినీతిని నియంత్రించి స్వచ్ఛమైన సేవలు అందుతాయి అని తెలిపినారు . ఈ చట్టము ను 2005 సం,లో కేంద్ర ప్రభుత్వము అమలలోతెచ్చింది అని తెలిపారు . పౌరులు అడిగిన సమాచారాన్ని 30 రోజులలో అధికారులు అందజేయాలని తెలిపారు. సమాచారము ఇవ్వడం లో జ్యాప్యం జరిగిన ,నిర్లక్ష్యం జరిగిన జరిమానాలు ఉంటాయన్నారు. ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి రాష్ట్ర , జాతీయ స్థాయిలో కమీషనర్లు ఉన్నారి తెలిపినారు . కళాశాల ప్రిన్సిపాల్ శ్రీహరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలు పట్లా ప్రాధమికంగా ఆవాహన కలిగి ఉండాలని కోరారు . ప్రతి విధ్యార్ధి ఉన్నత విద్యను అభ్యసించి బాద్యతగా ఎదగాలిని కోరారు. ఈ కార్యక్రమములలో లెక్చ రర్లు, విధ్యార్ధులు పాల్గున్నారని తెలిపారు .

వైసిపి మండల అధ్యక్షునిగా పరిటాల వీరాస్వామి నియామకం

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: వైసీపీ పార్టీ మండల అధ్యక్షునిగా పరిటాల వీరాస్వామిని నియమిస్తూ పార్టీ అధిష్టానంశుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర రెడ్డి సహకారం మరువలేనిదని వైసీపీపార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో పదవి లభించిందని ముందుగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చూచనలు సలహాలతో గ్రామస్థాయి నుండి పార్టీ ప్రతిష్ట కు కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న నాయకులను కార్యకర్తలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిస్కారానికి కృషి చేస్తానని అన్నారు.నన్ను నమ్మి పార్టీనాకు ఈ పదవి ఇచ్చింది పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న శాసనసభ ఎన్నికల్లో వైసీపీపార్టీ ఘన విజయానికి ఇప్పటినుండే అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులు వీరాస్వామికి శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ టిడిపి అధ్యక్షుని ఆక్రమ అరెస్టుకి నిరసనలు

విశాలాంధ్ర - రాపూరు: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ కి నిరసనగా వెంకటగిరి లో రిలే నిరాహార దీక్ష లోపాల్గొన్నరాపూ రు మండల స్థానికులు తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్ల పూడి రాఘవరెడ్డి, మండల నా యకులు పాల్గోన్న నిరాహార దీ క్ష లో కొండ్లపోడి మాట్లాడుతూ చంద్రబాబు గ ముఖ్యమంత్రి అయిన తరువాత ఫ్యాక్షనిజా న్ని అంతం చేసి రాష్ట్రాన్ని దేశం లోనే మంచి అభివృద్ధి పదంలో నడిపిస్తుంటే, ఈ సైకో ముఖ్య మంత్రి జగన్ మళ్ళీ ఈ ఫ్యాక్షని జాన్ని పెంచి పోసిస్తూ వీధికోక రౌడీని తయారు చేస్తూ ఎవరై నా ప్రశ్నిస్తే వారిని చంపి డోర్ డెలివరీ చేసే కొత్త సంప్రదాయా న్ని తీసుకు వచ్చారని. అలాగే తమిళనాడులో ఉన్న వీరు అధి కారంలో ఉంటే వారు, వారు అధికారంలో ఉంటే వీళ్ళపైన అక్ర మ కేసు పెట్టి జైళ్లకు పంపే కొత్త సంప్రదా యానికి తెరలే పారు. ఇదేపని మేము చేస్తే మీమంత్రులు ఎంఎల్ఏలు ఒక్కరు కూడా బయట ఉండ రు, మా చంద్ర బాబు గాంధీ వాది కావ చ్చు లోకేష్ బాబు మాత్రంఅలా కాదు జాగ్రత్త, ప్రజలు అమా య కులు అనుకుంటే నీబ్రమే వడ్డీతో పాటు తిరిగి ఇచ్చేస్తారు జాగ్రత్త సైకోజగన్ అని మాట్లాడడం జరిగింది.

మట్టి వినాయక ప్రతిమలు వాడండి

విశాలాంధ్ర - కావలి: మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలు వాడి పర్యావరణాన్ని పరిరక్షించా లని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు కావలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం పౌరునిగా మన ప్రధాన బాధ్యత అని, సోమవారం మనం జరుపుకునే "వినాయక చవితి పండుగ" పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా జరుపుకోవాలన్నారు. 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్' తో తయారు చేయబ డినటువంటి పెద్ద పెద్ద వినాయక విగ్రహాల వలన, అదేవిధంగా వినాయక విగ్రహాలను రంగు రంగు లుగా తీర్చిదిద్దుటకై వాడే కెమికల్స్ వలన ముఖ్యంగా భూమి, నీరు కాలుష్యం అవుతున్నా యన్నారు. ప్రజలు ముఖ్యంగా పిల్లలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందన్నారు. మట్టితో తయారుచేసిన ప్రతిమలు వాడి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిందిగా' ఆయన విజ్ఞప్తి చేశారు.

నిబద్ధత కలిగిన నేతపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

- బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు బ్రహ్మానందం

విశాలాంధ్ర - కావలి : మున్సిపాలిటీ పరిధిలోని బుడంగుంటలో ప్రజల పక్షాన నిరంతరం కృషి చేస్తున్న నిబద్ధత కలిగిన బిజెపి సీనియర్ నాయకులు పరుసు వెంకటేశ్వర్లు పై ఇటీవల కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని మానుకోవాలని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అన్నారు. భారతీయ జనతా పార్టీ "నా భూమి - నా దేశం" కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని బుడంగుంటలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త నిబద్ధతతో, నిస్వార్థంతో ప్రజల కోసం పనిచేస్తారని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే బిజెపి నాయకులపై దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

అవినీతి జరిగినట్టు నిరూపించండి: మాజీ మంత్రి సోమిరెడ్డి

- రిలే నిరాహార దీక్షలకు మహిళలు జనసేన నాయకులు పెద్ద ఎత్తున సంఘీభావం

విశాలాంధ్ర -మనుబోలు: స్కిన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేసులో అవినీతి జరిగినట్టు నిరూపించాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ డిమాండ్ చేశారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు మనుబోలులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ప్రజలు భారీగా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. శుక్రవారం ఆయన మనుబోలులో టిడిపి నాయకులు చేస్తున్న మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు పాల్గొని మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి తాను జైల్లో ఉన్నారని అందర్నీ జైల్లో పెట్టాలని ఆలోచనతో చంద్రబాబును అరెస్టు చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం లో ఉన్న ప్రిన్సిపాల్ సెక్రటరీలు చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని చెబుతున్న ఆయన్ని జైల్లో పెట్టడం దుర్మార్గం ఆలోచన అని అన్నారు. రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. మంత్రి కాకాని నీకు రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు .వ్యవసాయ శాఖలో పనిము ట్లు భారీగా దోపిడీ జరిగిందని ముఖ్యమంత్రికి లేఖ రాసి ఉన్నారని. అది చూసుకోవాలని హెచ్చరించారు. మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ ఎలాంటి కేసు ఎఫ్ఐఆర్ లేకుండానే చంద్రబాబును అరెస్టు చేయడం దారుణమని అన్నారు.సర్వేపల్లి జనసేన నాయకుడు సురేష్ నాయుడు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరంలో జాబ్ కాలండర్ తెచ్చారా? అభివృద్ధి చేశారా? పోలవరం పూర్తి చేశారా? రాజధాని కట్టారా? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ నిన్న రాజమండ్రి వెళ్లి చంద్రబా బును పరామర్శించి టిడిపి జనసేన ప్రభు త్వం ఏర్పాటు కాబోతోందని ఈ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బొమ్మి సురేంద్ర, వద్దినేని మస్తాన్ నాయుడు, వెంకటాచలం టిడిపి అధ్యక్షులు రాజా గౌడు, శ్రీనివాసులు నాయుడు ,రాయపాటి కిరణ్ ,మస్తాన్ యాదవ్, పచ్చి పాలు రామిరెడ్డి ,సాని వెంకట రమణయ్య ,చిట్టిబాబు, శివుడు రాజా గౌడ్ చల్లగిరి ప్రసాద్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

మైనారిటీల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

-మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బాజీ వెల్లడి

విశాలాంధ్ర-కార్పొరేషన్: బిజెపితోనే మైనారిటీల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బాజీ పేర్కొన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల బురోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీ న వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. విభజించు పాలించు అనే తరహాలో వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా , మాజీ జాతీయ మైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రెహమాన్, రాష్ట్ర కోశాధికారి సయ్యద్ షాజహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా, జిల్లా కార్యదర్శి అఫ్జల్, షేక్ షకీల సయ్యద్ నవీద్ షేక్. మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే చంద్రబాబుపై కేసులు: ఎమ్మెల్యే ఆనం...

విశాలాంధ్ర - మర్రిపాడు: తెలుగు దేశం పార్టీకి ప్రజలనుండి వస్తున్న ప్రజాదరణ ను చూసి ఓర్వలేక నే ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ నిబంధనలను తుంగలోకి తొక్కి జైలు కి పంపించారని వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు. అధికారం చేతిలో ఉందంటూ ఆట బొమ్మలా ఆడించాలంటే కుదరదని వైసీపీ ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు.శుక్రవారం మర్రిపాడు మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబుకు తోడుగా.. నియంత సైకో జగన్ పై...పోరాటం కోసం మేము సైతం... రీలే నిరాహార దీక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనం పాల్గొన్నారు.ముందుగా టీడీపీ శ్రేణులతో కలిసి అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీక్షా ప్రాంగణానికి చేరుకుని మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ ఎన్.టి.రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి టీడీపీ మహిళా కార్యకర్త లతో కలిసి బాబుతో నేను ప్ల కార్డులు ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించిఎమ్మెల్యేఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయాక లోటు బడ్జెట్ లో మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక నాయకుడు చంద్రబాబని "అన్నారు.చంద్రబాబు అవినీతి చేసారని సరైన ఆధారాలు లేకుండానే కేసులు పెట్టిపైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులు, దాడులును రాష్ట్ర ప్రజలు సహించరణి రానున్న ఎన్నికల్లో జగన్ ను ఇంటికి పంపడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రం లో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ రమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లి శెట్టి శ్రీధర్, సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ రాపూరు సుందరరామిరెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, మహిళా నాయకు రాలుశైలజా రెడ్డి, శాఖమూరి నారాయణ,సుబ్బరాయుడు, జనసేన మండల అధ్యక్షురాలుఓరుగంటి ప్రమీల,మాజీ ఎంపీపీ కటారి రమణయ్య,భీమవరం సొసైటీ మాజీ చైర్మన్ఎర్రమళ్ళ చిన్నారెడ్డి, మందాడి శ్రీనివాసులు నాయుడు,పుట్టం శ్రీనివాసులు రెడ్డి, గంగినేని శ్రీనివాసులు నాయుడు, మద్దిపాటి శ్రీనివాసులు నాయుడు, లక్ష్మీనరసయ్య, ఆరికట్ల పుల్లయ్య,పాలెం పోలయ్య,కృష్ణ పార్టీ మధుసూదన్ రెడ్డి,చంద్రబాబు ,సురేష్,పెంచలయ్య,వెంకట్రామయ్య,పలు గ్రామాలటిడిపి కార్యకర్తలు,అభిమానులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మరో సారి వైసీపీ మండల కన్వనర్‌గా చేవూరి

విశాలాంధ్ర - జలదంకి: జలదంకి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గా చేవూరు జనార్దన్ రెడ్డి నియామకం పట్ల మండలం లోని ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రాజకీయాలలోకి వచ్చిన తర్వాత ఆయన రాజకీయంగా ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్నారు.ఆయన సతీమణి సులోచనమ్మ సోమవరప్పాడు పంచాయతీ సర్పంచ్ గా ఉన్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వుల్లో కన్వీనర్ గా చేవూరిని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడం తో , ఇటీవల మండల కన్వీనర్ మార్పు జరుగుతుందంటూ వచ్చిన ఊహాగానాలకు తెరపడినట్లయింది.

నెల్లూరులో ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభల దృశ్యమాలిక